
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

3

గురువారం 2 మే 2024



గుంటూరు ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు అభ్యర్థి నసీర్, పశ్చిమ అభ్యర్థి మాధవి



గుంటూరులో జరిగిన ప్రజాగళం సభకు హాజరైన జన సందోహం

జన ప్రవాహం

- రోడ్ షోకు పోటెత్తిన జనం
- జైత్రయాత్రలా చంద్రబాబు ప్రజాగళం
- సైకో రాకుంటే.. గుంటూరు అద్భుతంగా ఉండేది
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి అభివృద్ధి
- గుంటూరు ప్రజాగళం సభలో చంద్రబాబు



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్న డిప్యూటీ మేయర్ సజీలా, షౌకత్

గుంటూరు, మే 1(ఆంధ్రజ్యోతి): ఐదు కిలోమీటర్ల దూరం.. రెండున్నర గంటల సమయం. ప్రజాగళానికి జనసునామీ పోటెత్తింది. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులకు తోడుగా వేలాది మంది ప్రజలు, మహిళలు, యువకులు తరలి రాగా.. కూటమి జెండాల రెపరెపల మధ్య.. తరలివచ్చిన అశేష జన వాహిని జయజయ ధ్వానాల మధ్య ప్రజాగళం రోడ్ షో జరిగింది. బుధవారం రాత్రి ఇన్నర్ రింగురోడ్డులోని శ్రీ కన్వెన్షన్ వద్ద మొదలైన చంద్రబాబు రోడ్ షో జన ప్రవాహంలా నగర వీధుల్లో సాగింది. దారిపొడవునా వేలాదిమంది ప్రజలను దాటుకుని ముందుకు సాగడానికి వీలు కాని పరిస్థితి ఏర్పడింది. నవభారత్‌నగర్, విద్యానగర్ చంద్రమౌళినగర్ మీదగా కొరిటెపాటు వరకు అడుగడుగునా జననీరాజనాలతో రోడ్ షో నిదానంగా సాగింది. లాడ్జిసెంటర్ నుంచి శంకర్‌విలాస్ సెంటర్ వరకూ రోడ్డుకు ఇరువైపులా వేలాదిగా తరలివచ్చిన వారు డివైడర్‌పై నించుని చంద్రబాబుకు అభివాదం చేశారు. శంకర్‌విలాస్ సెంటర్‌లో జనసాగరాన్ని చూసిన గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ 'చూశావా జగన్.. గుంటూరు కారం.. పసుపు మమకారం చూశావా జగన్' అంటూ నినాదాలు చేశారు. రోడ్ షోలో పెమ్మసాని, పశ్చిమ, తూర్పు అభ్యర్థులు గళ్లా మాధవి, నసీర్ చంద్రబాబు వాహనానికి ఇరువైపులా నిలుచుని ముందుకు సాగారు. అనంతరం జిన్నా టవర్ సెంటర్లో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. రాజధాని అమరావతిని సైకో ముఖ్యమంత్రి ధ్వంసం చేసి గుంటూరు అభివృద్ధిని విధ్వంసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. సైకో జగన్ అధికారంలోకి రాకుండా ఉంటే అమరావతి, గుంటూరు అభివృద్ధి అద్భుతంగా ఉండేదన్నారు. హైదరాబాద్‌లో 163 కి.మీ రింగురోడ్డు వేసిన తాను ఆ రికార్డును బద్ధలు కొట్టి 185 కి.మీ ఔటర్ రింగు రోడ్డు వేయడానికి పూనుకున్నానని చెప్పారు. ఆ రోడ్డు వచ్చి ఉంటే ఇటు గుంటూరు, అటు చిలకలూరిపేట, ఇంకోవైపు హనుమాన్‌జంక్షన్ వరకూ నలుదిక్కులా అభివృద్ధి జరిగి ఉండేదని, కానీ ఆ కలలన్నీ దుర్మార్గుడు విధ్వంసం చేశాడన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిని, గుంటూరును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



- గుంటూరులో చంద్రబాబు రోడ్ షోకు హాజరైన జనం

గుట్కా వ్యాపారి ఎమ్మెల్యే ముస్తఫా

గుంటూరులో గుట్కా వ్యాపారం, గంజాయి సరఫరా చేసే వ్యక్తి వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా. సిగరెట్ తయారీలోనూ గంజాయి కూర్చుతున్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు కొట్టేస్తున్నాడు. మంగళగిరి రోడ్డులో 8 ఎకరాలు, రెడ్డిపాలెంలో 35 ఎకరాలకు టెండర్ పెట్టాడు. ముస్లిం కాలేజ్ వద్ద కూడా వక్ఫ్ ఆస్తులు కబ్జా చేశాడు. టీడీపీకి అండగా ఉన్నాడని ముస్తఫా ఇంట్లో పనిమనిషిని కూడా నానా రకాలు వేధించి చిత్ర హింసలకు గురి చేశాడు. అలాంటి రోజే ఏదో ఒక రోజు ముస్తఫాకు వస్తుందని, అది గుర్తు పెట్టుకోవాలి. టీడీపీ అధికారంలోకి రాగానే వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం. వైసీపీ వాళ్ల మక్కెలు విరగ్గొడతా.

మాజీ ఎమ్మెల్యే సుభానితో మాట్లాడుతున్న బాబు



రోషం రావాలి

మీకు అమరావతి రాజధాని కావాలంటే మీలో రోషం.. కోపం రావాలి. అవి ఉంటే ఈ వైసీపీ వాళ్లు తిరగగలుగుతారా. వాళ్లు వస్తే ముందు అమరావతికి జై కొట్టి ఆ తర్వాత ఓట్లు అడగమనండి. మూడు రాజధానుల పేరుతో మీ పొట్టలు కొట్టి మిమ్మల్ని ఓటు అడిగే హక్కు ఎక్కడిదన్నారు. విశాఖ ప్రజలు వద్దంటున్నా జగన్ రాజధానిని అక్కడికి తీసుకెళతానంటున్నాడు. ఇదేనా జగన్ మీకు ఇచ్చే గౌరవం.



దారి పొడవునా అభిమానమే..

- నరసరావుపేటలో టీడీపీ జెండా ఎగరేస్తా
- జగన్‌ను సాగనంపేందుకు సిద్ధమైన అన్ని వర్గాలు
- చంద్రబాబే సీఎం కావాలని కోరుకుంటున్న ప్రజలు
- ఆంధ్రజ్యోతితో టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు

అపూర్వ ఆదరణ

ప్రజలకు ఇస్తున్న హామీలు

ప్రజా ప్రభుత్వంలో రహదారులకు మరమ్మతులు చేయిస్తాం. తాగునీటి సమస్యలు పరిష్కరించి ఇంటింటికి తాగునీరు అందిస్తాం. గ్రామాల్లో మురుగు కాల్వల నిర్మాణం, పంట కాల్వలను పునరుద్ధరిస్తాం. పట్టణంలో రెండు పూటలా తాగునీటి సరఫరా చేస్తాం. చెత్తపన్ను రద్దుచేసి పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. మున్సిపాల్టీ ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తాం. పట్టణంలో విలీనమైన శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆటోనగర్ ఏర్పాటు చేస్తాం.

పాలనపై ప్రజల్లో భయం

వైసీపీ పాలన అంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. జగన్ పాలనలో ఎవరికీ రక్షణ లేదని, వైసీపీ మూకల అక్రమ వ్యాపారాలు, దాడులు, హత్యలను ప్రస్తావిస్తున్నారు. జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడాలని, కూటమికి మద్దతు తెలియజేస్తున్నారు. నరసరావుపేటలో ఇబ్రహీం హత్య ముస్లింలను మనోవేదనకు గురిచేసింది. తప్పు జరుతుందని ప్రశ్నించినందుకు ఇబ్రహీం ను దారుణంగా హత్య చేశారని ఇది దుర్మార్గమని ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు.

మేనిఫెస్టోపై స్పందన

కూటమి మ్యానిఫెస్టోకు ప్రజలు ఆకర్షితులయ్యారు. కూటమి ప్రభుత్వం వల్లే సంక్షేమం, అభివృద్ధి సాధ్య మవుతుందని విశ్వసిస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, ఇతర పథకాలపై మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోంది. రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నరసరావుపేట, మే 1: మహిళల మంగళ హారతులు.. ఉత్సాహంగా యువత.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, రైతుల మద్దతు వస్తోంది. అన్ని వర్గాలు అపూర్వంగా ఆదరిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగిన అరాచకాలు, అక్రమ కేసులు, వేధింపులతో ఇబ్బందులు పడిన ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. వైసీపీ కంచుకోటను బద్ద లు కొట్టేందుకు అన్నివర్గాల ఓటర్లు అండగా నిలుస్తున్నారు. నరసరావుపేటపై టీడీపీ జెండాను ఎగుర వేస్తా.. అని నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ కూటమి అ భ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ చదలవాడ అర విందబాబు తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిన బీసీ వర్గానికి చెందిన అరవిందబాబుకు టీడీపీ రెండో సారి అవకాశం ఇచ్చింది. ఆ యనకు నియోజకవర్గ ఓటర్ల నుంచి సాను భూతి లభిస్తోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న అరవిం దబాబు వివిధ అంశాలపై ఆంధ్రజ్యోతి తో మాట్లాడారు. ఆ వివరాలుఆయన మాటల్లోనే..

- **చంద్రబాబుపై విశ్వాసం..**

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు వల్లే సాధ్యమవు తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. జాబ్ కావా లంటే బాబు రావాలన్న అభిప్రాయం యువత లో ఉంది. మెగా డీఎస్సీ విడుదల చేస్తారన్న నమ్మకం నిరుద్యోగ యువత నుంచి వ్యక్తమవు తోంది. జగన్‌ను సాగనంపుతామని అన్ని వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

- **ప్రజా స్పందన బాగుంది.**

ప్రచారంలో ప్రజా స్పందన బాగుంది. అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారు. ప్రచారంలో ప్రజల ఆదరాభిమానాలు చూపిస్తున్నారు. మహిళలు మంగళ హారతులిచ్చి స్వాగతం పలుకుతున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రైతులు కష్టాలను తెలియజేసి మద్దతిస్తు న్నారు. గ్రామాల్లో ప్రజలు గెలిపించు కుంటామని భరోసా ఇస్తున్నారు. ప్రజలు తనతో కలసి వెంటనడుస్తుండటం మరువలేనిది.

- **ప్రజలు ప్రస్తావిస్తున్న సమస్యలు**

గ్రామాల్లో మురుగు కాల్వలు, తాగునీటి సమస్యలను ప్రధానం ప్రజలు ప్రచా రంలో ప్రస్తావిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగర్ కాల్వలు పూర్తిగా పాడై పోయాయని, మరమ్మతు చేయక పోవడంతో సాగునీరు అందడం లేదని రైతులు చెబుతున్నారు. సాగునీరు లేక పంటలు కోల్పో యినా ప్రభుత్వం పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. గ్రామీణ రోడ్లు పూర్తిగా అధ్వానంగా ఉన్నాయని, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లు పడుతున్నట్లు ప్రజలు తెలిపారు. పట్టణంలో ఒక పూటే నీటి సరఫరా జరు గుతుందని, రెండు పూటలా ఇవ్వాలని కోరు తున్నారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని, వ్యర్థాలతో వీధులు నిండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దోమల నివారణకు కనీస చర్యలు తీసుకోవడం లేదని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రూ.69 కోట్లతో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన భూగర్భ డ్రెయినేజ్ పథకాన్ని నిరుపయోగంగా మార్చడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతు న్నారు. చెత్త పన్నుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.



కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు

- **ఎమ్మెల్యేపై ఆరోపణలు**

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై ప్రజలు పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు చేస్తు న్నారు. ఇసుక అక్రమ రవాణా, గంజాయిను ప్రోత్సహించారని తెలిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, భవనాల ప్లాన్లకు ఆయనకు డబ్బు చెల్లించాల్సిందేనని ఎకరవు పెట్టారు. మున్సిపల్ నిధులు అక్రమ వినియోగం, పచ్చదనం కార్యక్రమంలో అవినీతి జరిగిందని తెలిపారు. ఎదురు ప్రశ్నించిన వారిపై ఎమ్మెల్యే అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేశారని చెప్పారు. ఎమ్మెల్యే వేధిం పులపై పట్టణ వ్యాపారులు కూడా తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అసైన్డ్, ప్రభుత్వ భూమి అక్రమించి రియల్ వ్యాపారం చేశారని, దీనిపై టీడీపీ అధికారంలోకి రాగనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేదరికం లేని ముస్లిం సమాజ స్థాపనే లక్ష్యం

● శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్



ప్రచారంలో మాట్లాడుతున్న శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, పక్కన ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే1: రాష్ట్రంలో పేదరికం లేని ముస్లిం, మైనార్టీ సమాజాన్ని సాధించటటమే చంద్రబాబు, పవన్ కల్యాన్‌ల లక్ష్యమని శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ అన్నారు. పట్టణంలోని గుర్రాలచావిడి నుంచి తూర్పు మాలపల్లె మీదుగా రహమత్ నగర్, మద్దినగర్, సుభానీ నగర్‌లలో ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. వాటితో పాటు కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి, మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కూడా పాల్గొన్నారు. అనం తరం షరీఫ్ మాట్లాడుతూ టీడీపీ స్థాపించిన దగ్గర నుంచి తాను ఇక్కడే ఉన్నానంటే కారణం పార్టీ లౌకిక విధానాలు, మత సామరస్యానికి చేస్తున్న కృషే అన్నారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత 2600 కోట్ల బడ్జెట్ ముస్లింలకు కేటాయించి ముస్లింల పేదరికాన్ని దూరం చేయటా నికి 45వేల మందికి లక్ష రాయితీపై రూ.5 లక్షలు ఆర్థికసాయం చేశారన్నారు. ఇలాంటి విధానం వైసీపీ ప్రభుత్వంలో ఉందా? అని ప్రశ్నించారు. జగన్ సీఎం అయిన తరువాత ఒక ముస్లింకైనా రుణం ఇచ్చారా?, ఇస్లామిక్ బ్యాంక్ అన్నారు, గాలికి వదిలి వేశారు. దుల్హన్ పథకాన్ని నిర్వీర్యం చేశారు అని అన్నారు.. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతు టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు గురించి కొంతమంది దుష్ప్ర చారంచేస్తున్నారని, రాష్ట్ర పునఃర్నిర్మాణం, అభివృద్ధి ముస్లింలను పేదరికం కష్టాల నుంచి దూరం చేయటమే చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల లక్ష్యమన్నారు. ఎన్‌ఆర్‌సీ, సీఏఏకి చట్టబద్ధత బిల్లులకు ఎందుకు మద్దతు ఇచ్చారో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలుడి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న భాష్యం ప్రవీణ్

చెరువులో పడి ఇద్దరు చిన్నారుల మృతి

● మృతదేహాలను సందర్శించి నివాళులర్పించిన భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మే 1: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందిన సంఘటన మండలంలోని రామాపురంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. గొడ్డుగొర్ల కిషోర్, బుజ్జి దంపతుల రెండవ కుమారుడు అబీ, గొడ్డు గొర్ల నాగేశ్వరరావు, మరియమ్మ దంపతుల ఒక్కగాని ఒక్క కుమారుడు మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి వెళ్ళారు. రాత్రి 8:30 గంటలైనా ఇంటికి రాక పోవటంతో గాలించగా అనుమానం వచ్చి చెరువుగట్టుకు వెళ్లారు. సందీప్ చెప్పులు చెరువుగట్టుపై ఉండటంతో ప్రమాద వశాత్తు చెరువులోపడి మృతిచెంది ఉంటారని చెరువులోకి దిగి గాలిం చారు. ఇద్దరి చిన్నారుల మృతదేహాలు లభ్యమ య్యాయి. చిన్నారుల మృతదేహాలను కాలనీలోని వారి గృహాలకు తీసుకు వెళ్ళారు. సందీప్ కుటుంబంలో ముగ్గురు ఆడ పిల్లలు కాగా సందీప్ ఒకే ఒక్క కుమారుడు. మృతిచెందిన ఇద్దరు 7వ తరగతి చదువుతు న్నారు. వేసవి కాలం కావటంతో చెరువు వైపు వెళ్ళి ప్రమాద వశాత్తుచెరువులో పడి ఉంటారని స్థానికులు చర్చించుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఆయా గ్రామానికి వెళ్లి ప్రమాదం గురించి తెలుసుకున్నారు. అనంతరం బాలుర మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు.

చంద్రబాబు వస్తేనే ఎస్సీ వర్గీకరణ

● మాదిగల ఆత్మీయ సమావేశంలో మందా కృష్ణమాదిగ

● పాల్గొన్న శ్రీకృష్ణదేవరాయలు, యరపతినేని



మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయలు వేదికపై మందకృష్ణమాదిగ, యరపతినేని

దాచేపల్లి, మే1: మా జాతిని గెలిపించుకునే తపన తప్ప నాకు మరో ధ్యానలేదు. నా జాతి వర్గీకరణతోనే అభివృద్ధిని సాధిస్తుంది.. మీ బిడ్డను, మీ అన్నను 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా.. అక్కడ ప్రధాని మోదీ మనకు హామీ ఇచ్చాడు.. ఇక్కడ చంద్రబాబు మనకు అండగా వున్నాడు.. చంద్రబాబు వస్తేనే వర్గీకరణకు న్యాయం జరు గుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ ఉద్ఘాటించారు. బుధవారం దాచేపల్లిలోని ఎస్సీ కాలనీలో మాదిగల ఆత్మీయ సమావేశాన్ని గురజాల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మందా కృష్ణ మాదిగతో పాటు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావులు హాజరై ప్రసంగించారు.

మందా కృష్ణమాదిగ మాట్లాడుతూ 'నాకు గతంలో వైఎస్సార్, చంద్రబాబునాయుడులు పదవులిస్తామన్నారు. నా జాతి అభివృద్ధే నాకు ముఖ్యమన్న లక్ష్యంతోనే పదవులను తీసుకోలేదు. ఏబీసీడీ వర్గీకరణ చేయాలి, నా జాతి మొత్తం బాగు పడాలని పోరాటం చేస్తున్నాను'అని కృష్ణమాదిగ అన్నారు. నాడు చంద్రబాబునాయుడు సీఎంగా వున్నప్పుడు 22వేల మందికి ఉద్యోగాలు ఇప్పించామన్నారు. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత మాదిగలకు నమ్మక ద్రోహం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ పెట్టారు.. ఒక్క రూపాయి నిధులు కూడా లేవు. ఈ ఐదు సంవత్సరాల్లో మనల్ని రాజకీయంగా ఎదగనీయ కుండా చేశారు. మాదిగలకు నమ్మక ద్రోహం చేసిన వ్యక్తి సీఎం జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మా అన్న యరపతినేని శ్రీనివాసరావు, మా తమ్ముడు ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలును గెలిపించాల్సిన అవసరముందని కృష్ణమాదిగ అన్నారు.

12 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం : ఎంపీ అభ్యర్థి లావు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 12 వేల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాదిగల ఆత్మీయ సమావేశంలో వివరించారు. నరసరావుపేటలో బాబు జగజ్జీవన్‌రావ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. పార్లమెంట్ పరిధిలో 50 కమ్యూనిటీ హాల్స్‌ను నిర్మిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారికే ఖర్చుచేస్తామన్నారు. టీడీపీ అధికారం లోకి రాగానే అర్హత కలిగిన వారికి రుణాలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటుచేశారు కానీ ఛైర్మన్‌కు అధికారం లేదు.. గౌరవం లేదు. దళితులకు సంబంధించిన 25 స్కీమ్‌లను రద్దుచేశారు. వాటిని పునఃప్రారంభిస్తామని వివరించారు.

మాదిగల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా : యరపతినేని

మాదిగల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తానని, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగతో గత 30 సంవత్సరా లుగా మాకు అన్నదమ్ముల్లా అనుబంధం వుందని యరపతినేని తెలిపారు. ఏ సమస్య వచ్చినా నేనున్నానని, మాదిగలను అన్నివి దాల ఆదుకుంటానని, కమ్యూనిటీ భవనాలు కావాలన్నా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందించాలన్నా మీకెప్పటికీ అందు బాటులో వుంటానని యరపతినేని తెలిపారు. గురజాల నియోజక వర్గ పరిధిలోవున్న వేలాది మంది మాదిగలంతా సభా ప్రాంగణా నికి చేరుకోవడంతో దాచేపల్లిలోని రహదారి అంతా మాదిగ సోదరులతో నిండిపోయింది. సమావేశంలో డాక్టర్లు కర్నాటి వరలక్ష్మీ, వున్నం నాగమల్లికార్జునరావు, జనసేన నేతలు కటకం అంకారావు, మాతంగి సత్యానందం చిలుముల దుర్గారావు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టోతో

అన్నివర్గాల ప్రజలకు మేలు

● గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని



కూటమి మేనిఫెస్టోపై మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మే1: టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో అన్నివర్గాలకు మేలు కలిగించేలా వుందని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో పాటు మహిళకు వందనం, రైతుకు ప్రతి ఏడాది రూ.20 వేలు పెట్టుబడి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీతోపాటు అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, ఉచిత ఇసుకతో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు ఉపాధి దొరుకు తుందన్నారు. ఏప్రిల్ నుంచి రూ.4వేలు పింఛన్‌ను ఇంటివద్దనే అందించేలా మేనిఫెస్టోలో ప్రకటించడం పింఛన్ దారుల్లో సంతోషం వ్యక్తమవుతుందన్నారు. సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక లతో పాటు ఆర్యవైశ్య సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు, కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పన దినోత్సవాన్ని అధికారిక కార్యక్ర మంగా చేపడతామని యరపతినేని తెలిపారు. రూ.10లక్షలు విలువ చేసే చంద్రన్న బీమా ప్రీమియం రుసుంను గురజాల నియోజక వర్గంలో లక్షన్నర మందికి స్వయంగా తానే చెల్లించడం జరుగుతుందని యరపతినేని తెలి పారు. ల్యాండ్ టైటిలింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేలా కూటమి మేనిఫెస్టో ఉందని యరప తినేని తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

పట్టుకున్నది ఒకరిని.. కేసు మరొకరిపై !

● వైసీపీ నాయకుల ఒత్తిడితో సంబంధం లేని వ్యక్తిపై కేసు

మాచవరం, మే 1: ఎన్నికల నిబంధనలను అధికారులు తుంగలో తొక్కి వారే అక్రమార్కులకు దారిచూపిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలైన దొంగ చిక్కినప్పటికీ వైసీపీ నాయకుల ఒత్తిడితో అతనిని వదిలేసి సంబంధం లేని వ్యక్తిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్న సెబ్ అధికారుల వైఖరిపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మాచవరం ప్రభుత్వ మద్యం దుకాణంలో 20 మద్యం సీసాలు తీసుకొని వెళ్తున్న మాచవరం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఇకరిని సెబ్ పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. అంతలోనే వైసీపీ నాయకుల ఫోన్‌లో ఒత్తిడి తీసుకురావడంతో పట్టుకున్న వ్యక్తిని వదిలేసి వేరొక వ్యక్తిపై కేసు నమోదుచేశారు. ఈ విషయంపై విలేకరులు మాచవరం పోలీసులు, సెబ్ అధికారులను సంప్రదించేందుకు ఎంత ప్రయత్నించినా ఫోన్‌లు మాత్రం ఎత్తలేదు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో మద్యం తరలిస్తూ కిందపడి గాయాలైన వ్యక్తిని వదిలేసి మరొకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సెబ్ ఎస్‌ఐ ప్రతాప్‌కుమార్ తెలపడం విడ్డూరంగా వుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాచవరం గ్రామానికి చెందిన ఏసుపొంగు రామారావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రతాప్‌కుమార్ విలేకర్లకు తెలిపారు. ఈ సంఘటనపై దేశం పార్టీ శ్రేణులు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.



గారపాడులో గ్రామస్థులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బిందు మాధవ్

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

● పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్

పెదకూరపాడు, మే1: ఎన్నికల నియమావళిని ఉల్లంఘన జరిగినట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పల్నాడుజిల్లా ఎస్పీ బీ.బిందుమాధవ్ అన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామమైన గారపాడు గ్రామాన్ని బుధ వారం ఆయన సందర్శించారు. ఆ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకో వాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక సాధారణ అనేవిధంగా పోలింగ్ కేంద్రాలను విభజించామని, ఇందుకు తగిన విధంగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు ఓటు హక్కు విలువల గురించి వివరిం చారు. ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. ఎస్పీతో పాటు డీఎస్పీ గురునాథబాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, ఎస్‌ఐ వెంకటరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

3న క్రోసూరులో సీఎం జగన్ పర్యటన

క్రోసూరు: ఈనెల 3న సీఎం జగన్ క్రోసూరులో పర్యటించనున్నట్టు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాటు, సభా స్థలం మొదలైన వాటిని పరిశీలించారు. ఆయనతోపాటు సత్తెనపల్లి డీఎస్పీ జీ.గురునాథబాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, సీఐ మంగారావు, క్రోసూరు ఎస్‌ఐ ఉన్నారు.

ఈవూరివారిపాలెంలో అర్ధరాత్రి ఉద్రిక్తత

● గ్రామంలో వైసీపీ కవ్వింపు చర్యలు

చిలకలూరిపేట, మే1: చిలకలూరిపేట మండలం ఈవూరివారి పాలెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామంలో సీతారామాంజనేయ స్వామి గుడి వద్ద గ్రామస్తులు వార్షికోత్సవం నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామ వీధుల్లో భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. పైగా అదే రోజు గ్రామానికి చెందిన 50 ఎస్టీ కుటుంబాల వారు వైసీపీలో నుంచి ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో రాత్రి 10.30 గంటల సమయంలో చిలకలూరిపేట అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి కావటి మనోహర నాయుడు ఆ గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వెళ్ళారు. బాణాసంచా కాలుస్తూ అనుచరులతో కలసి ఆయన గ్రామంలో ముందుకు సాగారు. అయితే గ్రామానికి చెందిన కొందరు సమయం ముగిశాక ఎన్నికల ప్రచారం చేయటం పట్ల అభ్యంతరం వ్యక్తంచేశారు. అయినా వైసీపీ వర్గీయులు వెనక్కి తగ్గలేదు. గ్రామ యువకులు తమ ప్రచారానికి అభ్యంతరం చెప్పటంపై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. కావటి సహా ఆయన అనుచరులు కొద్ది సేపు అక్కడ బైఠాయించారు అనంతరం చిలకలూరిపేట రూరల్ పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం కన్పించలేదు. తెల్లవారు జామున 1.30 గంటల సమయంలో చిలకలూరిపేట రూరల్‌పోలీసు స్టేషన్‌కు వచ్చి ఈఘటనపై ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి, చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తెల్లవారు జామున 2 గంటల సమయంలో ఈవూరివారిపాలెం గ్రామానికి వెళ్ళి గ్రామస్తులకు భరోసా ఇచ్చి వచ్చారు. ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని, ఇటువంటి కుట్రలకు వైసీపీ వారు తల పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి ఈవూరివారిపాలెం గ్రామం కంచుకోటగా ఉన్నది. దీనికి తోడు వైసీపీలో మిగిలి ఉన్న 50 ఎస్టీ కుటుంబాలు కూడా టీడీపీలో చేరటంతో వైసీపీ నాయకులకు మింగుడు పడలేదు. ఈ సంఘటనలో వైసీపీ వర్గీయులు తమ పై రాళ్ళు వేసి బీభత్సం సృష్టించారని టీడీపీ వర్గీయులు తెలిపారు. ఈ రాళ్ళ దాడిలో కొల్లూరి సుబ్బారావు(50) అనే వ్యక్తి గాయ పడ్డారని కూడా గ్రామస్తులు తెలిపారు. కాగా ఈ సంఘటనపై ప్రత్తిపాటి పుల్లారావు నరసరావుపేట డీఎస్పీ వర్మతో మాట్లాడారు. ఆయన చిలకలూరిపేటకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. కాగా ఈవూరివారి పాలెంలో జరిగిన సంఘటన నేపథ్యంలో బాధ్యులైన ఇరు వర్గాలకు చెందిన కొందరిపై బైండోవర్ కేసులు పెట్టబోతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈవూరివారిపాలెంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబందించి చిలకలూరిపేట రూరల్ పోలీసు కేసు నమోదైంది.

అప్పులబాధ తాళలేక

కౌలు రైతు ఆత్మహత్య



గుర్రం చిన కోటయ్య (ఫైల్)

బొల్లాపల్లి, మే1: మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన గుర్రం చినకోటయ్య(42) అప్పుల బాధ తాట్టుకోలేక మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్టు బుధ వారం బొల్లాపల్లి ఎస్‌ఐ చెన్నకేశ వులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కోటయ్య 5 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని 2 ఎకరాల్లో మిర్చి, 3 ఎకరాల్లో వరి సాగు చేశారు. పంటలు సరిగా పండక ఆసించిన దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయి సుమారు రూ.6 లక్షలు అప్పుల పాలయ్యాడు. దీంతో అప్పుల బాధ తట్టుకోలేక ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడని ఎస్‌ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కోటయ్య మృత దేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ చెన్నకేశవులు తెలిపారు.

కూటమి విజయానికి మేనిఫెస్టో సోపానం

● పల్నాడు జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షుడు బ్రహ్మం గౌడ్

రెంటచింతల, మే 1: కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తాననడం అభినందనీయమని టీడీపీ సీనియర్ నేత, పల్నాడు జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షులు పోలగాని బ్రహ్మం గౌడ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో బడుగులకు ఎంతో మేలు చేసేదిగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గౌడ వర్గీయులు సంక్షేమానికి చేసిన కృషిని మరువ లేమని అన్నారు. అమరావతి పునర్నిర్మాణం, సాగునీటి రంగం, పారిశ్రామిక పెట్టుబడులు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, చంద్రన్న బీమా, కాపు, బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలు ఆయా వర్గాలకు మేలు చేస్తాయన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు.

సవతి తల్లిని హతమార్చిన కొడుకు

● కాళ్లకు విద్యుత్ షాక్ ఇచ్చి.. ఆపై హత్య

దాచేపల్లి, మే 1: ఇల్లు తనపేరున రాయలేదని సవతి తల్లి కాళ్లకు విద్యుత్ షాక్ ఇచ్చి ఆపై గడ్డపారతో తలపై మోది హత్యచేసిన ఘటన బుధవారం దాచేపల్లి మండలం గామాలపాడు పంచాయతీ శివారు శంకరాపురంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన బాణావత్ లక్ష్మీభాయి (45) అదే గ్రామానికి చెందిన దత్తునాయక్‌ను దత్తత తీసుకుంది. గత నాలుగు రోజుల నుంచి దత్తునాయక్ లక్ష్మీభాయి నివాసం వుంటున్న ఇంటిని తనపేర రాయాలని పలురకాలుగా వేదిస్తూ ఇబ్బంది పెడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె ఇంట్లో నిద్రిస్తుండగా విద్యుత్ స్తంభం నుంచి వైర్లకు లైన్ కలిపి నేరుగా ఆమె కాళ్లకు తగిలించాడు. ఆ తరువాత పక్కనే వున్న గడ్డపలుగుతో ఆమె తలపై మోది హత్య చేశాడు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తనంతట తానుగా వచ్చి లొంగిపోయాడు. లక్ష్మీభాయి భర్త బాణావత్ హరినాయక్ గత రెండేళ్ల క్రితం మృతి చెందాడు. దాచేపల్లి ఎస్‌ఐ శివనాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రచార రథంపై ఫీల్డ్ అసిస్టెంట్ మాలపాటి బాబు

వైసీపీ ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్

విక్రొండటౌన్, మే 1: వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మార్చి 19న మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారి ప్రచారాల్లో గోనుగుంట్ల వారిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ బాలు పాల్గొనడాన్ని టీడీపీ నేతలు గుర్తించి ఆర్వోకు ఫిర్యాదు చేశారు. అలాగు ఉప్పరపాలెంలో కిషోర్ కుమార్, దొండపాడు ఫీల్డ్ అసిస్టెంట్ కొండలు ప్రచారంలో పాల్గొనడంతో వారికి నోటీసులు జారీచేశారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

తాడేపల్లి టౌన్, మే 1: ఎంటీఎంసీ పరిధిలోని బ్రహ్మానందపురం ఎయిమ్స్ రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృతిచెందాడు. తాడేపల్లి ఎస్‌ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు మండలం వెలవపేట గ్రామానికి చెందిన రామిశెట్టి వెంకటేష్‌నాయుడు పెద్ద కుమారుడు గౌతమ్‌నాయుడు(12) అక్కడి వేసవి సెలవులకు తాడేపల్లి పరిధి కొలనుకొండలోని తాతయ్య కృష్ణారావు ఇంటికి వచ్చాడు. ఉదయం పాల ప్యాకెట్లు తీసుకురమ్మని బాలుడికి ద్విచక్ర వాహనం ఇచ్చి బైపాస్ రోడ్డులోని పాలబూతుకు పంపించారు. ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి వెంట వున్న ఎయిమ్స్ హాస్పిటల్ రోడ్డులోకి బాలుడు వచ్చాడు. ఈ క్రమంలో ఎదురుగా వెళుతున్న క్రేన్‌ను దాటుతూ అదుపుతప్పి క్రేన్ కిందపడడంతో అక్కడికక్కడే బాలుడు గౌతమ్ మృతిచెందాడు. ఈ ప్రమాద సంఘటనపై బాలుడి తండ్రి రామిశెట్టి వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

అమరాతికి ద్రోహం చేసిన వైసీపీకి ఓటు వెయ్యొద్దు

● 1597వ రోజుకు చేరుకున్న నిరసనలు



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే1: రాజధాని అమరావతిని నాశనం చేసిన వైసీపీకి ఓట్లు వేయవద్దు అని 33 వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు విన్నవించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు రైతులు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి చేస్తున్నఆందోళనలు, నిరసన దీక్షలు బుధవారం నాటికి 1597వ రోజుకు చేరకున్నాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజా రాజధాని కోసమని అమరావతికి భూములిస్తే, సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధానులని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అమరావతి అభివృద్ధితో రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. రాజధానిని విచ్ఛిన్నం చేసిన జగన్‌ను ఓడించాలని, అమరావతి నిర్మాత చంద్రబాబును సీఎం చేద్దామని అన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.85 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	140, 149,160
చికెన్ విత్ స్కిన్	268.00
చికెన్ స్కిన్ లెస్	278.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



ఎన్నికల ప్రచారంలో ఖడ్గం ధరించిన జూలకంటి బ్రహ్మారెడ్డి

వైసీపీ అరాచకాలకు ఓటుతో చెక్ పెట్టండి

● మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్ల రూరల్, మే 1: వైసీపీ అరాచకాలకు ప్రజలు ఓటుతో చెక్ పెట్టాలని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని ద్వారకాపురి, అచ్చమ్మకుంట, లచ్చంబావితండా గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోలోని సూపర్ 6 పథకాలు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి రాగానే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులమైన తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలును గెలిపిస్తే ఐదేళ్లు మీకు సేవ చేసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ధారునాయక్, యాగంటి మల్లికార్జునరావు, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్లటౌన్ : పట్టణంలోని 25వ వార్డుకు చెందిన ముదిరాజ్ సంఘీయులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. యెల్లబోయిన శివ, మల్లికార్జునతోపాటు మరో 50 మందికి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కారంపూడి : నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి శోభారాణి అన్నారు. స్థానిక ఎస్ఎస్సీ, యానాది, శరనవ రెసిడెన్సీ కాలనీల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమలో కూటమి నేతలు పాల్గొన్నారు.



పల్లెగుంతలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జంగా

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

● టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జంగా

గురజాలటౌన్, మే 1: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలని నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జంగా కృష్ణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని 16 గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పల్లెగుంతలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్, బావితరాల భవిష్యత్ నిర్ణయించేవన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, యరపతినేనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, పోటు నాగేశ్వరరావు, జాస్తి ప్రకాష్, కూటమి నేతలు పాల్గొన్నారు.



టైలరుగా ..

భాష్యం ప్రవీణ్

'గుడ్‌మార్నింగ్ క్రోసూరు..'

పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ 'గుడ్ మార్నింగ్ క్రోసూరు' కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రజలతో మమేకమయ్యారు. వివిధ చేతి వృత్తి దారులను, చిరు వ్యాపారస్తులను కలుసుకొని వారి ఆర్థిక, సామాజిక, వ్యాపార స్థితి గతులను అడిగి తెలుసు కున్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని, అన్నివిధాలా అండగా ఉంటానని ఆయన వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు పలువురు పాల్గొన్నారు.

- క్రోసూరు



గీత కార్మికుడిగా..



పాలు సేకరిస్తూ..

సున్నం వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

● బట్టీల యజమానులు, వ్యాపారులతో యరపతినేని..

పిడుగురాళ్ల, మే 1: సున్నం బట్టీల యజమానుల, వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణంలో సున్నం బట్టీల యజమానులు, వ్యాపారులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యరపతినేని మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇతరుల వ్యాపారాల్లో ఆపార్టీ నేతల జోక్యం ఎక్కువైందన్నారు. దీంతో వ్యాపారుల హక్కులను వారు కాలరాస్తున్నారన్నారు. సున్నం వ్యాపార రంగంలో మైనింగ్ అధికారుల పాత్రను తగ్గిస్తూ వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు సంస్థకు రాయల్టీ వసూళ్ల విధానాన్ని కట్టబెట్టడంతో వ్యాపారులు పడుతున్న ఇబ్బందులు తనదృష్టికి వచ్చాయన్నారు. గతంలో 90 రూపాయలు వున్న రాయల్టీ ప్రైవేటు సంస్థ వచ్చాక 180 రూపాయలు చెల్లించాల్సి వస్తుందన్నారు. మరో ప్రాంతంలో 200 ఎకరాలలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తే తగిన నగదు చెల్లించి సున్నం బట్టీలు అక్కడే నిర్మించుకునే విధంగా చూడాలని కొందరు వ్యాపారులు యరపతినేని దృష్టికి తీసుకొచ్చారు. పిడుగురాళ్ల, పిల్లుట్ల, మల్లవోలు సమీపంలో స్థలాన్ని ఎంపిక చేసి తగిన వసతులు కల్పించి వ్యాపారాలను ప్రోత్సహించే విధంగా చూస్తానని యరపతినేని హామీ ఇచ్చారు. అంతేకాకుండా సున్నం యజమానులు, క్వారీ యజమానులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎంఎంఇపిఎస్ సైట్‌ను నిలిపివేయడంతో వేల టన్నుల సున్నపురాయి నిరుపయోగంగా వుందని పలువురు వ్యాపారులు యరపతినేని దృష్టికి తీసుకొచ్చారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరా యలు, గురజాల అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలి పిస్తే మీ అందరి సమస్యలను పరిష్కరించి మీలో ఒకడిగా ఉంటానని యరపతినేని అన్నారు. ఈసందర్భంగా పలువురు వ్యాపారులు, యజమానులు యరపతినేనిని సత్కరించారు. సమావేశంలో లైమ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్చూరి నాగేశ్వరరావు, మారం శ్రీనివాసరావు, పెదవెంకటేశ్వర్లు, కోటహరి, సుబ్రహ్మణ్యం, ఈశ్వరరావు, మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.



సున్నంబట్టీల యజమానుల సమావేశంలో మాట్లాడుతున్న యరపతినేని

టీడీపీలో చేరికలు.. పిడుగురాళ్ల పట్టణంలోని 11వవార్డులో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 45 కుటుంబాలు, జానపాడులోకి మరో 25 కుటుంబాలు యరపతినేని సమక్షంలో టీడీపీలో చేరాయి.

టీడీపీ కార్యాలయంలో మేడే వేడుకలు ..

మే డేను పురస్కరించుకొని పట్టణ టీడీపీ కార్యాలయంలో త్రీ వీలర్ ఆటో మెకానిక్ యూనియన్‌లతో పాటు, భవన నిర్మాణ కార్మికులతో యరపతినేని శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.



కంకణాలపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కన్నా, లావు మేఘన, బొర్రా

వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం..

సత్తెనపల్లి రూరల్, మే 1: జగన్ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సత్తెనపల్లి నియోజక వర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కొమెరపూడిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజల భవిష్యత్ అంధకార మైందన్నారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌ను మార్చే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలంతా కంకణం కట్టుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తనతో పాటు కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను మోసం చేసిన వైసీపీ

సత్తెనపల్లి : వైసీపీ ప్రభుత్వం ఇసుక పాలసీలో మార్పులు తెచ్చి, వారికి పనులు లేకుండా చేసి వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టిందని కన్నా లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో బుధవారం భవన నిర్మాణ కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే భవన నిర్మాణ కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి తనను, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలను గెలిపించాలన్నారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు కన్నా లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎలినేడి రామస్వామి, అవ్వారు ప్రసాదరావు, సయ్యద్ పెద కరిముల్లా, కొమ్మిశెట్టి సాంబశివరావు, భవన్నారాయణ, పాల్గొన్నారు.

కంకణాలపల్లిలో ఎన్నికల ప్రచారం

మండంలోని కంకణాలపల్లిలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, లావు మేఘన, బొర్రా వెంకట అప్పారావులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను, లావు శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించాలని కన్నా కోరారు. గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ అమరేశ్వరరావు, పచ్చా సుధీర్, కొబ్బెర సుబ్బారావు, డీ బాపయ్య చౌదరి, టీడీపీ, జనసేన గ్రామ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విస్తృతంగా భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచారం

పెదకూరపాడు, మే 1 : పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బుధవారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 75 త్యాళ్లూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పెదకూరపాడు : అందరం కష్టపడితేనే రానున్న ఎన్నికల్లో విజయం సాధ్య మవుతుందని పెదకూరపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో అయన సమావేశం నిర్వహించారు. మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఓటర్లకు అవగాహన కల్పించాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



ఎన్నికల ప్రచారంలో విజయ సంకేతం చూపుతున్న భాష్యం ప్రవీణ్

అమరావతి: మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలోని వైసీపీకి చెందిన 75 కుటుంబాలకు టీడీపీలో చేరారు. ఇదే గ్రామానికి చెందిన మరో 30 కుటుంబాలు వైసీపీని వీడి బీజేపీలో చేరాయి.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25" September. 2018, of Hon 'b/e Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &6) rs. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **JULAKANTI BRAHMANANDA REDDY**

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **APLA - GENERAL ELECTION - 2024**

*Name of Constituency : **101 -M ACH ERLA**

I **JULAKANTI BRAHMANANDA REDDY** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description ofoffence(s)
1.	ADDL JUNIOR CIVIL JUDGE, MACHERLA	FIR.No.113/2023 OF MACHERLA RURAL P.S. dated 21/12/2023	UNDER INVESTIG ATION	337,364 r/w 34 IPCand Sec 3(1)(r)(s), 3(2)(Va) of SCs STs of POA Act, Alleging that after committing accident with an auto, by touching the caste name of complainant and abused in filthy language and forcibly get into the vehicle
2.	ADDL JUNIOR CIVIL JUDGE, MACHERLA	FIR.No.68/2023 OF VELDURTHY P.S. dated 30/08/2023	UNDER INVESTIG ATION	143,147,148,307 r/w 149 IPC, Alleging that basing on confession of other accused instigated and conspired to commission of offence
3.	ADDL JUNIOR CIVIL JUDGE, MACHERLA	FIR.No.198/2022 OF MACHERLA TOWN P.S. dated 17/12/2022	UNDER INVESTIG ATION	143,147,148,324,307,506,149 IPC, Alleging that formed unlawfully Quarrels indiscriminately with iron rod with a view to take the life of complainant basing on previous quarrels.
4.	ADDL JUNIOR CIVIL JUDGE, MACHERLA	FIR.No.126/2021 OF VELDURTHY P.S. dated 14/12/2022	UNDER INVESTIG ATION	143,147,341,353 r/w 149IPC, alleging that gathered unlawfully and obstructed the police from their duties.
5.	ADDL JUNIOR CIVIL JUDGE, MACHERLA	FIR.No.228/2021 OF MACHERLA TOWN P.S. dated 11/09/2022	UNDER INVESTIG ATION	188,270,283,290 IPC, 51DMA -2005, Alleging that violated the COVID19 rules and regulations, obstructed vehicular traffic and caused breach of public peace.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Dcscnption of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Nil	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- **JULAKANTI BRAHMANANDA REDDY**

ప్రధమ వర్ధంతి



కీ॥శే॥ యడ్లపల్లి వెంకటేశ్వరరావు చౌదరి గారు

జననం : 06-01-1973

జూపూడి గ్రామము, అమరావతి (మం), పల్నాడు జిల్లా

మరణం : 13-04-2023

మంచికి మారు పేరు మీరు, ప్రేమ ఆప్యాయతలతో అందరిని పలకరిస్తూ, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మీరు మా నుండి దూరమై సంవత్సర కాలం గడిచిననూ సదా మా హృదయాలలో ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీకివే మా ఘన నివాళులు...

ఇట్లు :

కుటుంబ సభ్యులు


సమావేశంలో కలెక్టర్ శివశంకర్, ఎన్నికల పరిశీలికులు

యువత భవిష్యత్తుకు ఈ ఎన్నికలు కీలకం

- టీడీపీతోనే యువతకు భవిష్యత్తు
- మంగళగిరిలో నారా బ్రాహ్మణి


మహిళా ఉద్యోగినులతో ఉత్సాహంగా సెల్ఫీ దిగుతున్న బ్రాహ్మణి

మంగళగిరి, మే 1: గత అయిదేళ్లలో రాష్ట్రంలో యువత ఉపాధి, ఉద్యోగవకాశాలు లేక భవిష్యత్తును తీవ్రంగా నష్టపోయిందని నారా బ్రాహ్మణి అన్నారు. ఈ పరిస్థితులు మళ్లీ పునరావృతమైతే యువతపై ఆధారపడిన కుటుంబాలు భయంకరమైన దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. అందుకే యువత భవిష్యత్తుకు జరుగనున్న ఎన్నికలు చాల కీలకమైనవైనవని.. ప్రతీ యువతి, ప్రతీ యువకుడు బాగా ఆలోచించి ఓటేయ్యాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి బ్రాహ్మణి బుధవారం మంగళగిరిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఆటోనగర్‌లోని ఫై కేర్ డాటా సెంటర్‌ను ఆమె సందర్శించారు. 2017లో లోకేశ్ ఐటీశాఖ మంత్రిగా వున్నపుడు ఆయన ఆహ్వానం మేరకు ఫైకేర్ కంపెనీని మంగళగిరిలో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఈ కంపెనీలో 650 మంది యువతీ యువకులు ఉద్యోగాలను చేస్తున్నారు. కంపెనీ సందర్శన సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ గత అయిదేళ్ల కాలంలో కొత్తగా రాష్ట్రానికి ఏతరహా కంపెనీలు రాకపోగా అనేక కంపెనీలు రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు. దీంతో యువత ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సివచ్చిందన్నారు. అందుకే తాను యువతకు తాను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అనే మాటే వినబడదన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, కొత్తకొత్త పరిశ్రమలు, ఐటీ సంస్థలను రప్పించడంలో తెలుగుదేశానికి వేరెవ్వరూ సాటిరారని ఆమె నొక్కి చెప్పారు. రాబోయే కాలంలో ఫై కేర్ కంపెనీ పదివేల మందికి ఉపాధి కల్పిస్తుందన్న ఆశాభావాన్ని బ్రాహ్మణి వ్యక్తం చేశారు.

కష్టపడే తత్వం, పట్టుదల వుంటి లక్షణాలు మహిళలను సమాజంలో ప్రత్యేకంగా నిలుపుతాయనడంలో సందేహం లేదని చెప్పారు. మహిళలకు సరైన ప్రోత్సాహాన్ని ఇవ్వాలేకానీ మహిళలు అద్భుతాలను సృష్టిస్తారన్నారు. ఫైకేర్ కంపెనీలో ఇంతమంది మహిళలు పనిచేయడం తాను మొదటిసారి చూస్తున్నానన్నారు. తాను కూడ హెరిటేజ్‌ఫుడ్స్, బసవతారకం కాన్సర్ హాస్పిటల్, ఎన్టీఆర్ ట్రస్టు నిర్వహణలో భాగస్వామిగా ఉన్నానంటే అందుకు తన భర్త లోకేశ్, అత్తమామల సహకారమే కారణమని బ్రాహ్మణి అన్నారు.

ఫైకేర్ కంపెనీ ఛైర్మన్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో ఏపీకి వచ్చిన మొదటి కంపెనీ తమదేనన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లోకేశ్ ఎంతో తపన పడేవారన్నారు. లోకేశ్ ప్రోత్సాహంతోనే మంగళగిరిలో తమ ఫైకేర్ డాటా సెంటర్‌ను ప్రారంభించామన్నారు. గత అయిదేళ్లలో మాత్రం తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందకపోయినప్పటికీ తాము ఎంతో ధైర్యంగా కంపెనీని నడుపుతూ వచ్చామన్నారు. తమ ఈ కంపెనీలో భవిష్యత్తులో మరింతమందికి ఉద్యోగవకాశాలను కల్పిస్తామని ఆయన భరోసాగా చెప్పారు. కాగా, బ్రాహ్మణితో మాట్లాడేందుకు ఐటీ ఉద్యోగులు ఉత్సాహాన్ని కనబరిచారు. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలను కల్పించాలని వారు బ్రాహ్మణికి విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం జరిగినంతసేపు ఫైకేర్ డాటా సెంటర్ ప్రాంగణం జై బాలయ్య నినాదాలతో మార్మోగిపోయింది.

ఈవీఎంలు, వీవీప్యాట్‌ల ర్యాండమైజేషన్

- జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్

నరసరావుపేట, మే 1: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని కేటాయించే 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేశామని కలెక్టర్. జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేష్ నరేంద్ర, శేష్ మణి పాండే, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎంలు, వివిప్యాట్స్ ల 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ కోసం ఎన్నికల కమీషన్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల సమక్షంలో డీఈవో లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వీవీప్యాట్స్ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశామన్నారు. సమావేశంలో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులు, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి 7 వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం పోలింగ్

ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియెగించుకునే అవకాశం ఎన్నికల అధికారి శివశంకర్ కల్పించామన్నారు. 5న పీవో. ఏపీవో, వోపీవోలకు, 6న పోలీస్ సిబ్బందికి, 7న డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు, అత్యవసర సర్వీసులలో పనిచేసే 33 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలట్ ఓటింగ్‌కు సదుపాయం కల్పించామని వివరించారు. జిల్లాలో పోస్టల్ బ్యాలట్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి.

పెదకూరపాడు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకూరపాడు
చిలకలూరిపేట : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గణపవరం
నరసరావుపేట : ఎస్ఎస్ఎన్ కళాశాల, నరసరావుపేట
సత్తెనపల్లి : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సత్తెనపల్లి
వినుకొండ : లయోలా స్కూల్, వినుకొండ
గురజాల : ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురజాల
మాచర్ల : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, రైల్వే గేట్ దగ్గర, మాచర్ల

జగన్ చెప్పేవన్నీ ఒట్టిమాటలే

- ముస్లింల 4 శాతం రిజర్వేషన్ తగ్గదు
- ఎంఎల్‌సీ ఇక్బాల్, యరపతినేని


మాట్లాడుతున్న ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, ఎంఎల్‌సీ ఇక్బాల్ తదితరులు

పిడుగురాళ్ల, మే 1: నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలంటూ జగన్ చెప్పే మాటలన్నీ ఒట్టి మాటలేనని ఎంఎల్‌సీ ఇక్బాల్ తెలిపారు. బుధవారం సాయంత్రం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో యరపతినేనితో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ వైసీపీలో మైనారిటీలకు ఎటువంటి గౌరవం లేదని భావించే ఆ పార్టీ నుంచి బయటకు రావడం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో మైనారిటీ కమిషనర్, సెక్రటరీగా పనిచేశానని, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ తగ్గకుండా వుండేందుకు ఆనాటి సీఎం చంద్రబాబు ఎంతో పోరాడారన్నారు. 4 శాతం రిజర్వేషన్ తగ్గకుండా ఢిల్లీలో కోర్టుకు వెళ్లి మైనారిటీల హక్కులను కాపాడిన నేతగా, మతసామరస్యానికి పాటుపడిన చంద్రబాబును తాను ప్రత్యక్షంగా చూశానని ఇక్బాల్ గుర్తుచేశారు. ఇప్పటి వైసీపీ నేతలు ఎన్నికల ప్రచారంలో రిజర్వేషన్‌పై చేస్తున్న దుష్ప్రచారం ఎవరూ నమ్మవద్దన్నారు. వైసీపీ హయాంలో ముస్లిం మైనారిటీలకు జగన్ తీరని అన్యాయం చేశాడని, దుల్హన్ పథకం, విదేశీవిద్య, కార్పొరేషన్ రుణాలు అందివ్వలేదన్నారు. గురజాల నియోజకవర్గంలో ముస్లిం మహిళలపై వైసీపీ నేతలు చేసిన దాడిని ఏ ముస్లిం మర్చిపోరన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గురజాలలో యరపతినేని శ్రీనివాసరావు ముస్లింల హజ్‌యాత్రకు లక్ష సాయం అందించడం గొప్ప విషయమని, అదేవిధంగా వేలాంగిణి మాత దర్శనానికి ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేస్తూ మీ అందరికీ అండగా వుండే యరపతినేనిని గెలిపించుకోవాలని కోరారు. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ నేతలు చెప్పే కల్లబొల్లి కబుర్లకు ఏ ఒక్కరు మోసపోవద్దని, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఓటు బ్యాంక్‌గానే చూసే వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. టీడీపీతోనే అన్నివర్గాలకు మేలు కలుగుతుందన్న విషయాన్ని గుర్తుంచుకొని చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. తొలుత రాష్ట్రప్రజలందరికీ మేలు కలిగేలా ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసిన చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో షేక్ బాబావలి, నంద్యాల ధనుంజయరెడ్డి, సయ్యద్ అమీర్‌అలి, దూదేకుల ఖాశింసైదా, పాండురంగ శ్రీను, సాతులూరి కుమార్, ఖాశిం, గుత్తికొండ సుభాని, కామిశెట్టి రమేష్, మునగా వెంకట్, ముజీబ్, షేక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డిని ఓడించండి

- ఆయన మాదిగ రిజర్వేషన్లకు వ్యతిరేకి..
- చంద్రబాబుతోనే మాదిగలకు సంపూర్ణ న్యాయం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ
- సమావేశంలో పాల్గొన్న శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం ప్రవీణ్


కృష్ణ మాదిగను సత్కరిస్తున్న ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్

క్రోసూరు, మే1: జగన్‌మోహన్‌రెడ్డి అనేక సందర్భాల్లో మాదిగ లకు ఇచ్చిన హామీలను విస్మరించారని, మాదిగలను మోసం చేశా రని, రాష్ట్రంలోని ఆయనను ఓడించాల్సిన అవసరం ఉందని ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ అన్నారు. బుధవారం క్రోసూరులో టీడీపీకూటమి ఆధ్వర్యంలో టీడీపీ అచ్చంపేట మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం అధ్యక్షతన మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. అసెంబ్లీలో మాదిగ రిజర్వేషన్‌కు వ్యతిరే కంగా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారన్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మాదిగలకు అన్నివిధాలా న్యాయం జరిగిందన్నారు. అందుకే 2014లో చంద్రబాబుకు ఎమ్మార్పీఎస్ టీడీపీకి మద్దతు ఇచ్చిందన్నారు. అయితే కొన్ని కారణాలతో 2019లో ఎమ్మార్పీఎస్ బాబుకు మద్దతు ఇవ్వలేదని, మరళా ఇప్పుడు మాదిగలకు సంపూర్ణ న్యాయం చేస్తానని చంద్రబాబు చెప్పడంతోనే మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని, దాని వల్ల మాదిగలకు వంద తరాల వరకు ప్రయోజనం కలుగుతుం దన్నారు. మాదిగ సోదరులం దరూ ఐక్యంగా మే 13న జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాదిగ జాతికి న్యాయం జరగాలంటే టీడీపీ కూటమి విజయం సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ మద్దతుతో తమ నియోజక వర్గంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి బలం రెట్టింపు అయిందన్నారు. అనేక సందర్భాల్లో కృష్ణ మాదిగను అనేక పదవులు వరించే అవకాశం ఉన్నప్పటికీ మాదిగ జాతి కోసం ఆయన వాటిని తృణప్రాయంగా వదులుకున్నార న్నారు. పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కృష్ణమాదిగ ఆధ్వర్యంలో క్రోసూరులో జరిగిన ఆత్మీయ సమావేశంతో తమలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింద న్నారు. సైకిల్‌గుర్తుపై ఓటువేసి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించా లని ఆయన కోరారు. అనంతరం మంద కృష్ణమాదిగను శ్రీకృష్ణదేవరాయలు, ప్రవీణ్‌లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొటనవేలు నరుక్కున్న మహిళ పరిస్థితి విషమం

- ఐదు రోజులుగా గుంటూరులో ఆమరణ నిరాహార దీక్ష
- క్షీణించిన దళిత మహిళ ఆరోగ్యం
- స్పందించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు


ఆమరణ దీక్షలో కోపూరి లక్ష్మి

గుంటూరు, మే 1: ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న అరాచకాలు, అక్రమాలపై గల్లీ నుంచి ఢిల్లీ వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టిన దళిత మహిళ, ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోపూరు లక్ష్మీ పరిస్థితి విషమంగా తయారైంది. ఐదు రోజులుగా ఆమె గుంటూరులో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం విదితమే. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలను నిరసిస్తూ ఆమె ఇటీవల దేశ రాజధాని న్యూఢిల్లీలో బొటనవేలును నరుక్కొని నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. బాధిత మహిళ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాల్లో వినతిపత్రాలను అందించారు. ఆ తర్వాత ఆమె గుంటూరు చేరుకొని తన నివాస ప్రాంతమైన కృష్ణతులసి నగర్‌లో ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఆమె దీక్ష ప్రారంభించి బుధవారం నాటికి ఐదు రోజులు పూర్తయింది. దీంతో ఆమె ఆరోగ్యం క్షీణించింది. ట్యాబ్లెట్లు కూడా వాడకుండా ఆమరణ నిరాహార దీక్ష చేస్తుండటంతో ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దేశ రాజధానిలో బొటనవేలు నరుక్కున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఐదు రోజులుగా గుంటూరులో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచీ స్పందన లేదు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతోందన్నారు. వైసీపీ అరాచక పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించే క్రమంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి సిద్ధమన్నారు. రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చారన్నారు. చిన్నారులు సైతం గంజాయికి బానిసలు అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, దళిత వర్గాలకు చెందిన పిల్లలను గంజాయికి బానిసలుగా చేసి వారి ద్వారా గంజాయి విక్రయాలు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. అదేవిధంగా భూకబ్జాలు, ఫోర్జరీ సంతకాలతో భూ దందాలు సాగిస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రశ్నించే వారిపై దాడులు, హత్యలకు తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. త్వరలో రాష్ట్రానికి వస్తున్న మోదీని కలిసేందుకు అవకాశం కల్పించాలని ఆమె మీడియా ముఖంగా వేడుకున్నారు.

జగన్ మళ్లీ గెలిస్తే ఎవరి భూమి మిగలనివ్వడు

- సినీ హీరో శివాజీ


మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న సినీ హీరో శివాజీ

చిలకలూరిపేట అర్బన్, మే 1 : జగన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ఎవరి భూములను మిగిలనివ్వడని సినీ నటుడు శివాజీ హెచ్చరించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మురికిపూడిలో మంగళవారం రాత్రి కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా శివాజీ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి టీడీపీ సూపర్ - 6 పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినది మొదలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ భూములు ఉన్నాయి? వాటిని ఎలా కబ్జా చేయాలి? అన్న దానిపై దృష్టి పెట్టారని, భూ రక్షా పేరుతో సర్వే చేసి భూముల వివరాలు తెలుసుకున్నారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా వాటికి ఎసరు పెట్టే పని మొదలు పెట్టారని శివాజీ ఆరోపించారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తి చేస్తే జగన్‌రెడ్డి హయాంలో రెండు శాతం పనులు కూడా చేయలేక పోయారని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ కక్ష, గుత్తేదారుల నుంచి కమీషన్లు దండు కోవడం కోసమే ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరాన్ని జగన్‌రెడ్డి బలి చేశారన్నారు. శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత కలలు సాకారం కావాలంటే చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమన్నారు. శాసన సభ్యునిగా ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీగా లావు శ్రీ కృష్ణ దేవరాయలను రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఏజెంట్లు కోవర్టులుగా ఉంటే అభ్యర్థులు మటాషే..!

రెంటచింతల, మే 1: ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రాల్లో కూర్చుని దొంగ ఓట్లను నివారించే ఏజెంట్ల చేతిలో పోటీలో వుండే ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం ఆధారపడి ఉంది. మార్చి 16 నుంచి పడిన కష్టానికి ఆ ఒక్క రోజే ఫలితం ఇవ్వనుంది. అటువంటి కేంద్రంలో పోలింగ్ సక్రమంగా జరుగుతుందా లేదా అని గమనించడం, బోగస్ ఓట్లు పడకుండా చూడడం ఏజెంట్ల విధి. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి కదలికను ఏజెంట్ నిశితంగా పరిశీలించి ప్రిసైడింగ్ ఆఫీసర్(పీవో) దృష్టికి తీసుకెళ్లాలి. అనుమానం వస్తే తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేయవచ్చు. ఆయా పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు తమకు నమ్మకమైన వారినే కూర్చోపెట్టాలి. ఏజెంట్ ఏ మాత్రం తప్పు చేసినా బెదిరింపులకు భయపడినా ఎదుటి పార్టీకి కోవర్టుగా మారినా పోటీలో వున్న వారు ఇంతే సంగతులు చిత్తగించవలెను. ఎన్నికల్లో పెట్టిన కోట్ల ఖర్చు, శ్రమ నీళ్లపాలవుతుంది.

ఓటు వేయడానికి ఇవి చూపిస్తే చాలు

రెంటచింతల, మే 1: రానున్న ఎన్నికల్లో గుర్తింపు కార్డు లేకున్నా ప్రత్యామ్నాయంగా వివిధ గుర్తింపు కార్డులు చూపించి ఓటు వేయవచ్చని భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డుపోస్టాఫీసు లేదా బ్యాంక్ జారీ చేసిన ఫొటో ఉన్న పాసు పుస్తకం, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్‌కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకార్డు, ఫించన్ మంజూరుచేసిన డాక్యుమెంట్, దివ్యాంగుల ఐడీ కార్డు చూపించి ఓటు వేయవచ్చు.


వివిధ రకాల ఐడీ కార్డులు

పైపులనూ.. వదల్లేదు

- లిఫ్ట్‌ఇరిగేషన్ పైపులను దోచేశారు !
- వైసీపీ నేతల దుశ్చర్యలపై రైతుల మండిపాటు
- సాగుకు చుక్కనీరు అందితే ఒట్టు
- పట్టించుకోని అధికార పార్టీ నేతలు

దాచేపల్లి, మే1: వేల ఎకరాలకు సాగునీరు అందించి చిన్న సన్నకారు రైతులకు అండగా వుండి పంటలకు సాగునీటిని అందిస్తున్న దండివాగు లిఫ్ట్‌ఇరిగేషన్‌కు చెందిన సిమెంట్ దోనెలను కూడా వైసీపీ నేతలు వదిలిపెట్టలేదు. అయిన కాడికి దోనెలను తెగనమ్ముకొని జేబులు నింపేసుకున్నారు. రైతులకు తాగునీరు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న టీడీపీ నేతల అభివృద్ధి పనులకు కేటాయించిన సామాన్లను అమ్ముకోవడం లిఫ్ట్‌ఇరిగేషన్‌కు చెందిన రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. వివరాలిలా వున్నాయి..

1999లో సాగర్ ఆయకట్టుకు దూరంగా వుండి రామాపురం మేజర్‌కు దిగువగా వున్న రామాపురం, పొందుగల, శ్రీనగర్, శ్రీనివాసపురం గ్రామాలకు సాగునీరు అందించాలని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సంకల్పించింది. అప్పటి గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి, దివంగత టీడీపీ నేత కోడెల శివప్రసాదరావు నేటి ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 3,200 ఎకరాలకు దండివాగు నుండి సాగునీరు అందించేందుకు రూపకల్పన చేశారు. 1999లో ప్రారంభించబడిన దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ఆయా గ్రామాల రైతులకు చెందిన భూముల్లో ఆరుతడులకు నీరు పుష్కలంగా అందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మూలనపడిన దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ గురించి 2013లో ఆత్మగౌరవ యాత్రతో పొందుగల నుంచి బయలుదేరిన మాజీ సీఎం చంద్రబాబునాయుడుకు యరపతినేని శ్రీనివాసరావు వివరించారు. అనంతరం టీడీపీ ప్రభుత్వంలో 2017లో మూడున్నర కోట్ల రూపాయలతో దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు. ఆ సమయంలో వెయ్యికిపైగా సిమెంట్ దోనెలను పక్కన పెట్టారు. భవిష్యత్‌లో కృష్ణానది నుంచి లిఫ్ట్‌ఇరిగేషన్‌కు లింకు కలిపితే ఈ దోనెలను ఉపయోగించుకోవచ్చునన్న ఆలోచనతో టీడీపీ నేతలు భద్రం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎదురుగా కనిపిస్తున్న దోనెలను చూసి వైసీపీ నేతలు అమ్ముకొని లక్షల రూపాయల సొమ్ములను జేబుల్లో నింపుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలో వున్న రైతులంతా సిమెంట్ దోనెలు మాయం కావడంపై బిత్తరపోయారు. ఇటువంటి అన్యాయాలకు కూడా పాల్పడవచ్చా.. పంట పొలాలకు ఉపయోగపడే పైపులను వ్యక్తిగతాలకు వాడుకోవచ్చా.. అంటూ ముక్కున వేలేసుకున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు తెలిసినా నామమాత్రపు చర్యలే తప్ప విచారణ అంటూ కాలక్షేపమే తప్ప జరిగింది ఏమీలేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.



నాటి పెద్దల కష్టం... ఇలా దోచేశారు...

దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఆయా గ్రామాల రైతులు, పెద్దలు రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు శ్రమించారు. కాళ్లకు చెప్పులు అరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగారు. సాగునీరు తెప్పించి పంట పొలాలకు తరలించి రైతుల్లో ఆనందాన్ని నింపారు. కానీ నేడు వైసీపీ నేతలు రైతుల ఆస్తిగా వున్న పైపులను అమ్ముకొని జేబులు నింపుకోవడం బాధగా ఉంది. ఇటువంటి చర్యలతో ప్రజల అభిమానాన్ని కోల్పోతారు.

- వేముల వినోద్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్


శ్రీనివాసపురంలోని దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్


లక్షల రూపాయలతో నిర్మించిన విద్యుత్ మోటార్లు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు, లావు రత్తయ్య, డాక్టర్ లావు మేఘన తదితరులు

ముస్లింలు, ఎస్సీలు ఎంతో అండగా ఉన్నారు

● ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, మే 1: కష్టకాలంలో ముస్లింలు, ఎస్సీలు అండగా తనకు ఉన్నారని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులోని విజయ్ కల్యాణ మండపంలో ముస్లింల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఓడిపోయిన మొదటి నెలలోనే ప్రజల్లోకి వెళ్లామని, కరోనా వచ్చిన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులు బాధపడుతుంటే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదుకోలేదని, అయితే మేము అన్నం, తాగునీరు రోగులందరికీ అందించామన్నారు. దీనిని కూడా వైసీపీ నాయకులు అడ్డుకునేందుకు యత్నించారన్నారు. ఎమ్మెల్యే చేసిన దుర్మార్గాలు ఐదేళ్ళు ఎండగట్టామని, పోలీసులు కేసులు పెట్టారని, ప్రతి ఉద్యమంలో ముస్లిం మహిళలు అండగా నిలిచారన్నారు. డాక్టర్ లావు మేఘన మాట్లాడుతూ షాదీఖానాలు ఏర్పాటుచేస్తామని, విజయవాడలో హజ్ హౌస్ అనేది ప్రారంభిస్తారని చెప్పారు. డాక్టర్ అరవిందబాబు, లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఆశీస్సులు అందించి దీవించాలని కోరారు. లావు రత్తయ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఏ సమస్య వచ్చినా సంప్రదిస్తే సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తామన్నారు. సమావేశానికి టీడీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ మాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ, వనమా శివ, ఇగ్బాల్, షేక్ మీరావలి, షేక్ మన్నాన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేటీ కాలనీలో 15 కుటుంబాలు టీడీపీలో చేరిక

కేశానుపల్లి (నరసరావుపేట రూరల్), మే 1: మండలంలోని ఎస్ఆర్‌కేటీ కాలనీకి చెందిన 15కుటుంబాల వారు బుధవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారిలో ఇద్దరు వలంటీర్లు కూడా ఉన్నారు. కార్యక్రమంలో బాసేశ్వరరావు, అమర్నాద్, వీరయ్య, గద్దె నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యం: డాక్టర్ అమూల్యా

గోనెపూడి (నరసరావుపేట రూరల్), మే 1: రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని డాక్టర్ చదలవాడ అమూల్యా తెలిపారు. నరసరావుపేట మండలం గోనెపూడి గ్రామంలో కూటమి పార్టీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు గెలుపు కోసం ఆయన కుమార్తె డాక్టర్ చదలవాడ అమూల్యా గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కలిగించారు.



నరసరావుపేట మండలం గోనెపూడిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ అమూల్యా

ఓటు అనే ఆయుధంతో రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల

నరసరావుపేట టౌన్, మే 1: రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా ఉందని, రాబోయే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరగింది. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక రాష్ట్రంలో ఉన్న ఒక్కొక్క కుటుంబంపై రూ.8లక్షల భారంపడిందన్నారు. రాష్ట్రానికి సంపద సృష్టించే రాజధాని లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలకు ముందు సాధ్యం కాని అనేక అబద్ధపు హామీలు ఇచ్చి, చివరికి దివ్యాంగులను కూడా మోసం చేసిన ఏకైక వ్యక్తి జగన్‌రెడ్డి మాత్రమే అన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ, ప్రజలకు రక్షణ కల్పించేలా ఐపీఎస్ అధికారులు తమ వ్యవహార శైలిని మార్చుకోవాలని హితవు పలికారు. నరసరావుపేట నియోజకవర్గంలో తన ఓటమి ఖాయమని తలచి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక పథకం ప్రకారం అలజడులు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారన్నారని ఆరోపించారు. పల్నాడు ఎస్పీ నరసరావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. సమావేశంలో తెలుగురైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మేడే సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతున్న జీవీ

మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేస్తా : జీవీ

వినుకొండ, మే 1: ఇళ్లులేని మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేస్తామని కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన ఖాకీ డ్రెస్ ధరించి కార్మికులకు మద్దతుగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆయన ఇటీవల ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కార్మికుల పొట్ట కొట్టారని, కార్మికుల కష్టనష్టాలు విన్న పాపానపోలేదని సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న లావు కృష్ణదేవరాయులు, తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

● వినుకొండ, మే 1 : పట్టణ, వినుకొండ మండలంలోని పలు ప్రాంతా ల్లో 75 అరుణ పతాకాలను ఆవిష్కరించినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యలయం వద్ద, పార్టీ కార్యాలయంలో జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలోపార్టీ నాయకులతోపాటు కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతివరప్రసాద్

ఘనంగా మే డే

వినుకొండ, మే 1: మేడే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పట్టణ, వినుకొండ మండలంలోని పలు ప్రాంతాల్లో 75 అరుణ పతకాలను ఆవిష్కరించినట్లు పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతివరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యలయం వద్ద జెండా ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కార్మికుల చట్టాల అమలుచేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపునకు కంట్రోల్ రూమ్

నరసరావుపేట లీగల్, మే 1: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఎక్సైజ్ నేరాల అదుపునకు ప్రకాష్‌నగర్‌లోని ఈఎస్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు నరసరావుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి జీ నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఎవరికైనా ఎక్సైజ్ నేరాలకు సంబంధించి సమాచారం తెలిస్తే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 9032690039కి తెలియ జేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేస్తున్న సిబ్బందిపై వివిధ కేసుల్లో పట్టుబడిన9మంది సూపర్ వైజర్లను, 8మంది సేల్స్‌మెన్‌లను మొత్తం 17 మందిని ఉద్యోగాల నుంచి తొలగించామన్నారు.

పొలంలో వేసే రాళ్లపై కూడా జగన్ ఫొటోలు ఎందుకు? సినీ నటుడు శివాజీ

● చిలకలూరిపేటలో ప్రత్తిపాటితో కలిసి ప్రచారం

చిలకలూరిపేట, మే: రాష్ట్రంలో పొలం గట్ల రాళ్ల మీద, పాసు పుస్తకాల మీద జగన్ ఫొటోలు ఎందుకని సినీ నటుడు శివాజీ, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం రాత్రి ప్రశ్నించారు. పట్టదారు పాస్ పుస్తకాల నుంచి సర్వే రాళ్ల వరకు తన ఫొటోలు వేసుకున్న జగన్ ఇక వాటిని అతడి పేరు మీదకు మార్చుకోవడమే మిగిలిందన్నారు. స్థానిక 17వ వార్డు వడ్డెర కాలనీలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సినీనటుడు శివాజీ మాట్లాడుతూ తాత ముత్తాతలు ఇచ్చిన భూముల వద్ద జగన్‌రెడ్డి ఫొటోలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కనిపించిన ప్రతి ఆస్తిని తాకట్టు పెట్టిన జగన్ రేపు బ్యాంకుల వద్ద ఈ భూములన్నీ ప్రజలివి కాదు ప్రభుత్వానివే అని చెప్పడానికి రాళ్లపైనా అతడి బొమ్మలు వేయించారా అని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఏమాత్రం ఏమరుపాటుగా ఉండి వైసీపీకి ఓటేసినా వారి భూములు, ఆస్తుల కబ్జాలకు లైసెన్స్ ఇచ్చినట్లే అన్నారు. పవన్ లాంటి గట్టిగా ప్రశ్నించేవారు ఎప్పుడూ ఒకరు ఉండాలన్నారు. జగన్‌రెడ్డికి ధనదాహం తప్ప పేదవారికి న్యాయం చేద్దామన్న ఆలోచన కూడా లేదన్నారు. మోసగాళ్లు, దొంగల పార్టీ వైసీపీ హయాంలో ఐదేళ్లుగా రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. చిలకలూరిపేట పట్టణంలో కనీసం సమస్యలను పరిష్కరించేవారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు.



చిలకలూరిపేటలో జరిగిన ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు శివాజీ, మాజీమంత్రి ప్రత్తిపాటి

కాంట్రాక్టు సిబ్బందికి ప్రభుత్వ పథకాలందజేస్తాం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, మే 1: కూటమి ప్రజా ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది అందరికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందిస్తామని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నర్సులు, కాంపౌండర్ల అసోసియేషన్ ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటితో పాటు లావు రత్తయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి గెలుపుపై అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. చిలకలూరిపేటలో టీడీపీ గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా సేవలందించారన్నారు. చిలకలూరిపేట నియోజవర్గ పరిధిలోని నర్సులు, కాంపౌండర్లకు రెండు సెంట్లు స్థలంతో పాటు ఇళ్ల నిర్మించి ప్రత్యేక కాలనీ ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే వారి అసోసియేషన్ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, బీజేపీ కన్వీనర్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాటి వెంకట కుమారి

● చిలకలూరిపేట అర్బన్, మే 1: చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించిన ఎన్‌డీఏ మేనిఫెస్టోలో మహిళలకు వరలాజల్లు కురిపించారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి అన్నారు. మండలంలోని పసుమర్రు, గుదెవారిపాలెంలో ప్రత్తిపాటికి మద్దతుగా ఇంటింటి ప్రచారం ఆమె నిర్వహించి, సూపర్-6 పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావును, నరసరావుపేట స్థానం నుంచి పార్లమెంట్‌కు శ్రీకృష్ణదేవరాయలును సైకిల్ గుర్తుపై ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

● పట్టణంలోని పురుషోత్తపట్నం 31వ వార్డుకు చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావును పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆయన ప్రత్తిపాటిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

● చిలకలూరిపేట అర్బన్: రాష్ట్రంలోని శ్రామిక, కార్మికవర్గాల జీవితాల్లో చీకట్లు నింపిన నియంత సీఎం జగన్‌రెడ్డి అని మాజీ మంత్రి, టీడీపీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. టీఎస్‌టీయూసీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ప్రత్తిపాటి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీతోనే మాదిగలకు గుర్తింపు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

వినుకొండ టౌన్, మే 1: స్వాతంత్రం వచ్చిన తర్వాత మాదిగలకు గుర్తింపు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు. పట్టణంలోని శివయ్యస్థూపం సెంటర్‌లో బుధవారం మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ల రామయ్య మాట్లాడుతూ నిప్పుకణిగా మారిన లోకేశ్‌తో జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ అంతం కాబోతుందని జోస్యం చెప్పారు. మాదిగలకు ఏదైనా పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని, 175 నియోజకవర్గాల్లో మాదిగలు ఎన్డీఏ కూటమి నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీలో ఏనాడు మాదిగలకు కుర్చీవేసి కూర్చోపెట్టలేదని, చంద్రబాబు నాయుడు మాదిగలకు గుర్తింపు తెచ్చారని తెలిపారు. వినుకొండలో కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులును, కృష్ణదేవరాయలను అత్యాధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగలకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి, ఎన్టీఆర్ నివాస గృహాలు నిర్మిస్తామని, ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, జనసేన పార్టీ నాయకులు నాగశ్రీను, మాదిగ టీడీపీ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పక్కన జీవీ ఆంజనేయులు తదితరులు

ఎన్‌డీఏ మేనిఫెస్టోకు విశేష స్పందన: జీవీ

వినుకొండ టౌన్, మే 1: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్‌డీఏ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని వినుకొండ మాజీ ఎమ్మెల్యే ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులతో కలిసి బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుంచి రాష్ట్రంలో ఆధార్‌కార్డు కల్గిన ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడంపై ఆయన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధించకపోగా 15 సంవత్సరాలు మద్యం ఆదాయాన్ని సైతం తాకట్టుపెట్టిన ఘనుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నాశిరకం మద్యంతో వేలమంది యువకుల ప్రాణాల బలికి కారణమైన జగన్మోహన్‌రెడ్డిని ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రొడ్డా వీరాంజనేయరెడ్డి, మీసాల మురళీకృష్ణ, బొల్లా వెంకటకోటయ్య, జనసేనపార్టీ నాయకులు నిశంకర శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేడం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మేళ్ళవాగు, గండిగనుమల నుంచి టీడీపీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న జీవీ ఆంజనేయులు

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

వినుకొండటౌన్, మే 1: తాగునీళ్ళు ఇప్పించండి మహాప్రభో అని ప్రజలు మొత్తుకుంటే అదిచేతకాక నియోజకవర్గాన్ని మొత్తం మద్యంలో ముంచి దోచుకుంటున్న ఘనుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో వాటర్‌గ్రిడ్ పథకం కింద రూ.640కోట్ల రూపాయలు నిధులు తెచ్చిన నేటికి కూడా పనులు ప్రారంభించలేదన్నారు. బొల్లాపల్లి మండలం మేళ్ళవాగు, గండిగనుమల నుంచి సుమారు 25కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన మేళ్లవాగు మాజీ ఎంపీటీసీ సభ్యులు గుత్తికొండ పుల్లయ్యతోపాటు పలువురిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం: జీవీ

నూజెండ్ల, మే 1: ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా పనిచేస్తామని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని తలార్లపల్లి, మారెళ్ళవారిపాలెం, వీ అప్పాపురం గ్రామాల్లో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, టీడీపీ నాయకులు నక్కా వీరారెడ్డి, నక్కా బుల్లీశ్వరరెడ్డి, కుంటా కోటిరెడ్డి, మాదాల యలమంద, నాగా సుబ్బారెడ్డి, కొత్త దయాకర్, గన్నెపూడి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: టీడీపీ మేనిఫెస్టోతో అభివృద్ధి ఖాయమని ఉమ్మడి గుంటూరు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ లగడపాటి వెంకటరావు అన్నారు. నూజెండ్లలో బుధవారం మేనిఫెస్టో విడుదల సందర్భంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్రమోడీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఎం.మురళీకృష్ణ, టీడీపీ నేతలు అంజయ్య, ఆర్.వీరాంజనేయరెడ్డి, బి.అంజిరెడ్డి, ఎల్.నూరిబాబు, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం మందకృష్ణ మాదిగ

వినుకొండ టౌన్ మే1: మాదిగ జాతి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ జస్టిస్ రామచంద్ర కమిటీ నివేదిక ఆధారంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఎబీసీడీ వర్గీకరణ చేశారన్నారు. దీంతో మాదిగజాతికి 22 వేల ఉద్యోగ అవకాశాలు లభించాయని, రాజకీయంగా అవకాశం కల్పించిన వ్యక్తి నారా చంద్రబాబు తెలిపారు. ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి అండగా నిలిచిన వ్యక్తి జీవీ ఆంజనేయులు అన్నారు. యువకుడైన కృష్ణదేవరాయులను, మనసున్న వ్యక్తి జీవీ ఆంజనేయులను గెలిపించుకుంటే శాసనసభలో, పార్లమెంటులో వర్గీకరణ సాధించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ, పక్కన లావు, జీవీ

మాదిగలను దగా చేసిన జగన్: అరవిందబాబు

నరసరావుపేట టౌన్, మే 1: చరిత్రలో మాదిగలను దగా చేసిన ఏకైక పాలకుడు జగన్‌రెడ్డి మాత్రమేనని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలోని జమీందార్ ఫంక్షన్ హాల్‌లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమేళనం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మాదిగలను కుటుంబ సభ్యులుగా గుర్తించి ఎల్లవేళలా అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. కానీ జగన్‌రెడ్డి మాత్రం దళితుల్ని చంపిన వారిని వెంటేసుకొని తిరుగుతున్నాడన్నారు. దళితులలో ఏ వర్గానికి నష్టం జరగకుండా జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని చెప్పిన దమ్మున్న పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. ఇప్పటికే డప్పు కళాకారులు, చర్మకారులకు 50ఏళ్లకే పెన్షన్ అమలు చేస్తున్నామని, సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యద ర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, కొట్టా కిరణ్‌కుమార్, చిన్నపరెడ్డి, బాదుగున్నల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మందా కృష్ణమాదిగ తదితరులు

లారీఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి

శావల్యాపురం, మే 1: వేగంగా వస్తున్న లారీ ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై శావల్యాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల మేరకు పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా (34) గుంటూరులోని సోనాలిక ట్రాక్టర్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొత్త ట్రాక్టర్‌ను డెలివరీ ఇచ్చేందుకు మంగళవారం రాత్రి గుంటూరు నుంచి కర్నూలుకు బయలుదేరాడు. శావల్యాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు రాగానే గుంటూరు నుంచి వినుకొండ వైపునకు వెళుతున్న లారీ వెనుక నుంచి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ట్రాక్టర్ బోల్తాపడటంతో డ్రైవర్ కరీముల్లా రోడ్డుపైపడి తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది క్షతగాత్రున్ని వెంటనే వినుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీముల్లా మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంటిలోకి దూసుకెళ్లన టిప్పర్.. వృద్ధురాలు మృతి



నాగమ్మ (ఫైల్ ఫొటో)

చిలకలూరిపేట, మే 1: చిలకలూరిపేట - నరసరావుపేట రోడ్డులో పట్టణంలోని పోలిరెడ్డిపాలెం వద్ద బుధవారం ఉదయం టిప్పర్ ఇంట్లోకి దూసుకెళ్లిన ప్రమాదంలో నాటకరాణి (అన్నపురెడ్డి) నాగమ్మ (60) అనే వృద్ధురాలు అక్కడికక్కడే మృతిచెందింది. కూలి పనులు చేసుకొని జీవిస్తున్న ఈ మహిళ రోడ్డుపక్కన ఒక రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నది. నరసరావుపేట రోడ్డునుంచి వస్తున్న ఒక ఇసుక టిప్పర్ అదుపుతప్పి ఇంటిలోకి దూసుకువెళ్ళింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అర్బన్ ఎస్ఐ సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

చిలకలూరిపేట, మే 1: రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చిలకలూరిపేట లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ సంఘం అధ్యక్షుడు బుధవారం అన్నారు. ప్రజా మేనిఫెస్టో కమిటీ ఆధ్వర్యంలో ఓటుపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓటు విలువను గుర్తించినప్పుడే ప్రజల సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఆయన తెలిపారు. చిలకలూరిపేట ప్రాంత సమస్యలపై ప్రజా మేనిఫెస్టోలో పొందుపరిచిన పది అంశాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రజామేనిఫెస్టో కమిటీ కన్వీనర్ మాదాసు భానుప్రసాదు, మురకొండ వెంటరావు, శ్యామ్‌ప్రసాదు, శ్రీనివాస్, ఫిరోజ్, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోటయ్యకు జీవీ నివాళులు

బొల్లాపల్లి, మే 1: మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన గుర్రం చిన కోటయ్య అనే రైతు పండించిన పంటలు సరిగా పండక అప్పులబాధతో కోటయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న జీవీ అంజనేయులు వినుకొండ ప్రభుత్వ ఆస్ప త్రికి వెళ్లి కోటయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కోటయ్య కుటుంబాన్ని పార్టీపరంగా ఆదుకుంటామన్నారు. కార్య క్రమంలో పార్టీ నేతలు కాట్రగడ్డ గోవిందరాజులు, నరసింహారావు, రమణ య్య, వెంకటేశ్వర్లు, పోకా శ్రీనివాసరావు, పలువురు నాయకులు ఉన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

నరసరావుపేట లీగల్, మే 1: పట్టణంలోని గుంటూరు రోడ్డులోని సాయిబాబా దేవాలయం వద్ద బుధవారం 15 సీసాల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ బీ నయనతార తెలిపారు. నిందితురాలు కోటేశ్వరమ్మను అదుపులోకి తీసుకున్నామని, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.